# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట




భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** దేశంలో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతతో కలిసి రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అందరూ ఫలాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏ వో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాలటౌన్, నవంబర్26, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు బుధవారం గద్వాల ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా మండలాల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ నియమ, నిబంధనలపై నిర్వహిస్తున్న శిక్షణపై పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఏదశలోనూ అలసత్వానికి తావు లేకుండా, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహారణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ నాగేంద్రం, శిక్షణ జిల్లా నోడల్ అధికారి రమేష్ బాబు, మాస్టర్ ట్రైనర్స్ నరేష్, జహీరుద్దీన్, అగస్టీన్, విష్ణు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న బైకు.. ఇద్దరు మృతి



ప్రవీణ్ (ఫైల్)



రమేష్ (ఫైల్)

**పెబ్బేరు, నవంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలో నేషనల్ హైవే రోడ్ రంగాపూర్ బైపాస్ దగ్గర బైకు మీద వెళ్తూ రోడ్డు దాటుతుండగా ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని రంగాపూర్ బైపాస్ వద్ద నేషనల్ హైవేపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల రమేష్ (50) తన కుమార్తె భర్త అయిన కొల్లాపూర్ కు చెందిన ప్రవీణ్ (32) ఇద్దరూ కలిసి రంగాపురం నుంచి పెబ్బేరుకు బైక్ పై వస్తున్నారు. ఈ క్రమంలో బైపాస్ వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి కర్నూలు వెళుతున్న కారు ఢీకొట్టడంతో రమేష్, ప్రవీణ్ ఇద్దరూ చెరో చోట తీవ్ర గాయాలతో రోడ్డుపై కింద పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ లో ఇద్దరినీ వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పెబ్బేరు రెండో ఎస్సై దివ్య రెడ్డి తెలిపారు.

## అమిస్తాపూర్‌లో అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్

**భూత్పూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ యుపీఎస్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అక్షయ పాత్ర ద్వారా విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఎంత మంది పిల్లలున్నారని పాఠశాల ఉపాధ్యాయులను అడిగారు. పాఠశాలలో 144మంది విద్యార్థులున్నారని ఇక్కడి ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ ఐదోతరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమౌతున్నాయా? లేదా అని విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 26 ప్రభాత వార్త:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సిఈఓ వెంకట రెడ్డి, డిపిఓ నిఖిల, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితులతో ముఖాముఖి

### పాల్గొన్న రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి



భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి , చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :** ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు ముఖాముఖి అయ్యారు. బుధవారం మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్‌ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ముంపు గ్రామాలలో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం చేపడతామన్నారు. నర్వ మండలం జంగం రెడ్డి పల్లిలో 57 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రతినిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో పరితపిస్తారని అన్నారు. మంత్రి శ్రీహరి వత్తిడి వల్లే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నప్పటికీ ఇక్కడికి రావాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాంత సమస్యలను పరిశీలిస్తామని ఉత్తమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి పాటు పడుతాం

- పార్టీలో ఎలాంటి విభేదాలు లేవు
- అందరి సహకారంతోనే జిల్లా అధ్యక్ష పదవి
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 26 ప్రభాతవార్త:** పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం పాటుపడతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా శివసేన రెడ్డిని ఎన్నుకున్న అధిష్టానానికి, సహకరించిన వనపర్తి జిల్లా నాయకులకు, మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శివసేన రెడ్డిని అభినందించారు. ఇంతకుముందు జిల్లా అధ్యక్షులుగా చేసిన వారు ఇప్పుడు శివసేనారెడ్డి ఇలా అందరం కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఏది ఏమైనా మా బాణం చనిపోయిన టిఆర్ఎస్ పార్టీపై బ్రతికున్న బిజెపి పార్టీపై ఉంటుందని స్పష్టం చేశారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఒక ఎమ్మెల్యే, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ ,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలా ముగ్గురం కలిసి వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో – మిగతా4లో..

## ప్రభుత్వ భూమి స్వాధీనం.. హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**బాలానగర్ నవంబరు 26 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని 209 సర్వే నెంబర్లో 1-06 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. గత కొన్ని రోజుల క్రితం ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి, ప్లాట్లు చేసి విక్రయించారు. ఇటీవల గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు అందడంతో, రెవెన్యూ అధికారులు స్పందించి, సర్వే నిర్వహించారు. బుధవారం మండల రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి, భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డును నియమించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇనాయత్ అలీ, బాలానగర్ జిపిఓ, గ్రామస్తులు ప్రభులింగం, మహేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు మొదటి విడత నామినేషన్లకు సంబంధించి నోటిఫికేషన్ జారి చేసి గురువారం ఉదయం 10.30 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఆర్.ఓ కేంద్రాల్లో ఎన్నికల నోటీస్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు




వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు



విసి లో పాల్గొన్న రాష్ట్ర ఎన్నికల అధికారిని రాణి కుముదిని

సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడం జరిగిందన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు ఇప్పటికే టి. పోల్‌లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎఫ్.ఎస్.టి. సర్వైలియన్ స్టాటిస్టిక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం జిల్లాలో మొదటి విడతలో నిర్వహించాల్సిన 5 మండలాలకు సంబంధించిన 87 గ్రామ పంచాయితీలు, 780 వార్డులకు గాను 30 క్లస్టర్లలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేసి ఉదయం 10.00 కు నోటిఫికేషన్ విడుదల చేసి 10.30 నుండి 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, డిఎల్‌పిఓ రఘునాథ్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- తొలి విడతలో 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు
- మోడల్ ప్రవర్తనా నియమావళి అమలుపై కఠిన చర్యలు, సూచన
- నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక దృష్టి
- రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఇతర శాఖల అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 26 ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపత్ రావు పాటిల్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, ఇతర ఎన్నికల నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి విడతలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ నుండి తొలి విడుతలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 460 జీపీలు, 4,102 వార్డులు ఉన్నాయని, డిసెంబర్ 11వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతలో కల్వకుర్తి, ఊర్కోండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెల్కపల్లి 6 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1326 వార్డులు, డిసెంబర్ 14వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో బిజినపల్లి, నాగర్‌కర్నూల్, తిమ్మాజిపేట, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్ద కొత్తపల్లి 7 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1412 వార్డులు, అదేవిధంగా డిసెంబర్ 17న నిర్వహించే గ్రామ పంచాయతీ మూడో విడతలో అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదర, ఉప్పునుంతల, చారకొండ 7 మండలాల్లోని 158 గ్రామపంచాయతీలు, 1364 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను అందించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొదటి విడతలో 151 సర్పంచుల స్థానాలకు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు నిర్వహించే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించారని, ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను తాను అధికారులు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎస్ఎస్‌టి, విఎస్‌టి బృందాలతో పాటు వీడియో చిత్రీకరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలి విడత ఎన్నికలకు 46 క్లస్టర్లలో రేపు గురువారం నామినేషన్ల ప్రక్రియ స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల జాబితా వివరాలతో పాటు, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వెబ్ సైట్లులో అప్లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలి:సిఐటియు




అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

**ఆత్మకూర్ నవంబర్ 26,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కార్మికుల పాలిట కుదిబండగా మారుతున్న నాలుగు లేబర్ కోర్లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను పూజిస్తూ కేవలం నాలుగు లేబర్ కోడ్లగా మార్చడానికి నిరసిస్తూ బుధవారం రోజు మున్సిపల్ కేంద్ర మైన ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ రంగాలకు మద్దతు పలుకుతూ కార్మికుల పట్టణ కొట్టేందుకు ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే నలుగురు లేబర్ కోడ్లను అమలులోకి తేవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్లను మూలంగా కార్మికులకు కావాల్సిన కనీస సౌకర్యాలు తగ్గకపోవడమే కాకుండా ప్రావిడెంట్ ఫండ్ మరియు గ్రాటివిటీ వంటి పథకాలు కూడా అందకుండా పోతాయిని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేని పక్షంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలానికి చెందిన ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు సిఐటియు నాయకులు భారతీయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండులో సరైన వసతులు కల్పించండి

**అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆర్యం, డిఎంకు వినతి**



డిఎంకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** గత 20 ఏళ్ల నుండి మూతపడ్డ పాత బస్టాండు పున ప్రారంభం అయింది. కానీ బస్టాండ్ ముందు ఉన్న కాలువలో చెత్త పేరుకుపోయిందని, ప్రయాణికులకు నీటి సౌకర్యం కల్పించాలని బుధవారం ఆర్ఎం కు, డిఎం కు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండ్ లో చుట్టూ ఉన్న మట్టి దిబ్బలు, చెత్తా చెదారం శుభ్రం చేయాలని, ముఖ్యంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్ఎంను కోరారు. అన్ని ఊర్లకు వెళ్లే బస్సులు పాత బస్టాండ్ నుండి వెళ్లాలని , బస్టాండ్ దగ్గర పార్కింగ్ చేసిన ప్రైవేటు వాహనాలను తొలగించాలని డీఎం ను కోరారు. ప్రయాణికులకు కూర్చోవడానికి తగిన సౌకర్యం, ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా.సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, శివకుమార్, రాము, కొత్తగొల్ల శంకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### హక్కులు వినియోగించుకోవాలి

## ప్రాథమిక విధులు పాటించాలి

**సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని**

**పెబ్బేరు, నవంబరు 26 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరులోని మత్స్యశాఖ కళాశాలలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ అధికరణ 32 రాజ్యాంగానికి గుండె వంటిది అని అన్నారు. ఏ వ్యక్తికైనా ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు ఆ వ్యక్తి 32 అధికరణ ప్రకారం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు అని తెలియజేశారు. ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్న విధంగానే ప్రాథమిక విధులను పాటించవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన కూడా ఉంది అని తెలియజేశారు. ప్రతి పౌరుడు కూడా రాజ్యాంగం పట్ల,రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. అధికరణ 39 ప్రకారం అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు, కళాశాల ప్రధానోపాధ్యాయులు డా. సకారం పాల్గొన్నారు.

## నామినేషన్ల కేంద్రాల వివరాలు




సమావేశంలో మాట్లాడుతున్న నాయసేవ అధికారి రజిని

**ఉప్పునుంతల, నవంబరు 26 ప్రభాతవార్త :** మండలంలో మూడో విడత డిసెంబర్ 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు కసరత్తులు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ వరుణ్ తేజ తెలిపారు. మండలంలో 27 గ్రామపంచాయతీ ఎన్నికలకు,222 వార్డు సభ్యులకు సంబంధించి 7 సెక్టార్లలో నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని సహాయ జిల్లా అధికారి, ఎంపిడిఓ వరుణ్ తేజ పేర్కొన్నారు. 1).ఉప్పునుంతల సెక్టార్ పరిధిలో : ఉప్పునుంతల, దేవ దారి కుంట తండా, కంసానిపల్లి, కంసానిపల్లి తండా, 2)పిరట్వాన్ పల్లి సెక్టార్ పరిధిలో : పిరట్వాన్ పల్లి, అయ్యవారిపల్లి, రాయిచెడు. 3).సదగోడు సెక్టార్‌లో: సద గోడు, తిరుమలాపూర్, మొల్గర, పెద్దాపూర్. 4) వెల్టూర్ సెక్టార్ పరిధిలో: వెల్టూర్, సూర్య తండా, తాడూరు, తిప్పాపూర్, కొరటికల్. 5) గువ్వలోని పల్లి సెక్టార్ పరిధిలో: గువ్వలోని పల్లి, ఈరట్వాన్ పల్లి, లతీపూర్. 6). పెనిమిళ్ళ సెక్టార్ పరిధిలో: పెనిమె ళ్ళ,సిబి తండా, పూర్య తాండ. 7) లక్ష్మాపూర్ సెక్టార్ పరిధిలో: లక్ష్మాపూర్, దాసర్లపల్లి, మామిళ్ళపల్లి, ఉప్పరిపల్లి, మర్రిపల్లి గ్రామాలకు చెందిన వారు మాత్రమే సర్పంచ్, సభ్యులకు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందని ఎంపిడిఓ,సహాయ జిల్లా ఎన్నికల అధికారి వరుణ్ తేజ వివరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఉపోద్ఘాతం చదివి వినిపిస్తూ, రాజ్యాంగం మహత్తును, ప్రతి పౌరుడు పాటించాల్సిన కర్తవ్యాలను వివరించారు.మన దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందేలా రూపొందించబడిన భారత రాజ్యాంగం, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అన్నారు. 1949 నవంబర్ 26న ఆమోదించబడిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, బలిగేరా శివారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు రఘు గౌడ్,పాండు, అశోక్,వంశీ తదితరులు హాజరయ్యారు.

## భూత్పూర్ బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు

**భూత్పూర్,నవంబర్ 26,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదొవార్డు బీసీ కాలనీలో పిచ్చకుంట్ల చెన్నయ్యకు రాష్ట్ర ప్రభుత్వం మంజూ రు చేసిన ఇందిరమ్మ ఇల్లు అన్ని హంగులతో పార్తయినందున బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి ఆయన సతీమణి కవిత ప్రారంభించారు.నూతన గృహప్రవేశం చేస్తున్న చెన్నయ్య దంపతులకు ఎమ్మెల్యే జీఎంఆర్-కవిత దంపతులు నూతన వస్త్రా లు సమర్పించి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఇళ్లులేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్,భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భూత్పూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ,కాంగ్రెస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటు ఇతర నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,మశ్చేందర్,కోరె పవన్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్-కవిత దంపతులు

# ఎన్నికల నియమాలను పగడ్బందీగా అమలు చేయాలి

**ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, నోడల్ అధికారులు

**వనపర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** జిల్లాలో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి తో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా 1977 ఎన్నికల యాక్ట్ ప్రకారం మొదటి 24, 48, 72 గంటల్లో అమలు చేయాల్సిన నియమాలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడుతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో వనపర్తి, పెద్దమందడి, ఘనపూర్, గోపాల్‌పేట, రేవల్లి, ఎదుల మండలాల్లోని 86 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గాను రేపు ఉదయం 10 లోపు ఫార్మా1 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆర్ఓ కార్యాలయంతో పాటు సంబంధిత 87 గ్రామ పంచాయతీలలో అతికించాల్సి ఉంటుందని ఆదేశించారు. నవంబర్, 27న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్లు వేసేందుకు చివరి తేదీ నవంబర్ 29న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన ఉంటుందని నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు డిసెంబర్ 1న ఆర్డీఓ కార్యాలయము అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణ డిసెంబర్ 3న మధ్యాహ్నం 3.00 గంటల లోపు ఉంటుంది. మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. అదేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది. నామినేషన్లు క్లస్టర్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాత్రమే నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవడానికి ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అవకాశం ఉంటుందని, లౌడ్ స్పీకర్లు మాత్రం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. లౌడ్ స్పీకర్లు, ఇతర సభలు సమావేశాలకు అభ్యర్థులు తహసిల్దార్ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. మొదటి విడత ఎన్నికలు నిర్వహించే 780 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓలు ముందుగానే పరిశీలించి వాటిలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం నుంచే ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. అధికారులు చాలా జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని, లేని పక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి బుధవారం నుంచే నిఘా పెట్టడం జరిగిందని, ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.ఎస్.టి బృందాల్లో అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎవరిని అనుమతించబడదని, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే ఆర్.ఓ కార్యాలయంలో వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి పోలీస్ భద్రత చేయడం జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, అందరూ నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యలు తెరిచేందుకు ఆదేశాలు ఇవ్వండి

**మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా**



రాష్ట్రమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి సమస్యలు తీర్చాలంటూ సన్మానిస్తున్న నాయకులు

**ఆత్మకూర్ నవంబర్ 26, ప్రభాతవార్త :** ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలవ మరియు రామన్పాడు బ్యాలెన్స్ ఎంక్వైర్వాయర్ ద్వారా రైతులకు సాగంటి సమస్య ద్వారా ఏర్పడుతున్న సమస్యలు పరిష్కరించినందుకు స్థానిక అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ తదితరులు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్లుగా ప్రభాతవార్తకు తెలిపారు. బుధవారం రోజు మక్తల్ నియోజకవర్గం లోని అనకొండ గ్రామంలో భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి వచ్చినటువంటి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సూచన మేరకు కలిసి విజ్ఞప్తి చేసినట్లుగా వారు తెలిపారు. ప్రతి సంవత్సరం రబి సీజన్లో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరంతక తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారని ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రధాన ఎడమ కాలువ నీరు సంపూర్ణంగా పారుతున్నప్పటికీ ఈ ప్రాంతా రైతులకు మాత్రం పూర్తిస్థాయిలో ఆయకట్టు రైతులకు సాగునీరు అందించలేకపోతున్నారని ఈ విషయంపై పలమార్లు గతంలో ఆందోళనలో చేపట్టినప్పటికీ చర్యలు చేపట్టలేదని వారు మంత్రి దృష్టికి తెచ్చినట్లుగా తెలిపారు. ఈ ప్రాంత రైతులకు సాగునీటిని అందించిన తర్వాతనే కింది ప్రాంతానికి సాగునీరు తరలించే విధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వారు కోరినట్లుగా తెలిపారు. అంతేకాకుండా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్నటువంటి రామంతాడు బ్యాలెన్స్ రిజర్వాయర్ సెక్టర్లో నీటి లీకేజీతో సాగునీరు పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని సెక్టర్ల మరమ్మతులకు కూడా తగిన ఆదేశాలు జారీ చేసి రైతులకు మేలు కలిగించే విధంగా చీరలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లుగా వారు తెలిపారు.

## మామిడి తోటలకు ఆర్గానిక్ ఫర్టిలైజర్ వాడాలి



మామిడి తోటలో పూతను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు

**వీపనగండ్ల నవంబర్ 26, ప్రభాతవార్త:** మామిడి తోటలకు ప్రధానంగా జూన్ జూలై ఆగస్టు నెలలో ఆర్గానిక్ ఫర్టిలైజర్ వాడడం వల్ల చెట్టు దిగుబడి ఎక్కువగా వస్తుందని రిటైర్డ్ ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలోని సమీప మామిడి తోటలో రైతులతో ముఖాముఖి సమావేశం బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మామిడి తోటలో సస్యరక్షణ విధానాలను రైతులు ఏ రకంగా పాటించాలి.వాటికి సంబంధించిన దిగుబడి ఏ విధంగా వస్తుంది అనే దానిపై ఆయన వివరణ ఇచ్చారు. రైతులు మామిడి తోటలను సంరక్షించుకొని విధానంలో ఎక్కువగా పురుగుమందులు వాడడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఈసందర్భంగా తెలిపారు. రైతులు మొదట ఆర్గానిక్ ఫర్టిలైజర్‌తో పాటు చెట్టు యొక్క బలం పెరిగే విధంగా మందులు వేయాలని అప్పుడే అవి కాపుదశకు వచ్చి రైతుకు ఆశించినటువంటి విధంగా పంట దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు. అయితే ఆగస్టు సెప్టెంబర్ నెలలో పురుగు మందుతో పాటు 19.19.19. వాడాలని సూచించారు. దాని తర్వాత ఆకు కోలు వస్తున్న దశలో 00.52.34 వాడాలని ఆయన సూచించారు. దీనితోపాటు ఆకూలు నుండి పూత దశ మొదలయ్యే సమావేశంలో తామర పురుగు బంక పురుగు ఆశించి పూతను రాకుండా ఇబ్బంది కలిగించే స్థితి తీసుకొస్తాయని వాటికి గాను తగు పురుగుమందులను వాడి జాగ్రత్త తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశానికి రైతులు హాజరు కావడం జరిగింది.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు



రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**ఉప్పునుంతల, నవంబరు 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. భారతరాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11నెలల 18 రోజులలో బాబా సాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని, రాజ్యాంగ పీఠిక లోని సార్వభౌమ, సామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం జాతీయ సమగ్రత పాదాల గురించి విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీతలు వివరించారు. కుల, మత, ప్రాంతం, లింగ బేధం లేకుండా దేశ పౌరులు అందరు సమానంగా ఎదిగే విధంగా, సమాన గౌరవం పొందే విధంగా అన్ని రంగాల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు దేశభక్తిని, దేశాభివృద్ధి లో పౌరుల బాధ్యతలను తెలిపే ప్రాథమిక విధులను అందరికీ ఆర్థికంగా, సామాజిక న్యాయం అందించడానికి ఆదేశిక సూత్రాలను పొందుపరచడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం రాజ్యాంగ మొత్తం 470 ఆర్టికల్ లు,12 షెడ్యూలు, 25 భాగాలుగా అతి, పెద్ద లిఖిత రాజ్యాంగం మనదని తెలియజేశారు. రాజ్యాంగం స్ఫూర్తితో విద్యార్థులు బాగా చదువుకొని హక్కులు ఉపయోగించుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకించిన అసోసియేషన్



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రంగారావు

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వము ఉన్న ఫలంగా అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్బంధంగా వ్యతిరేకిస్తున్నట్లు గద్వాల ఎల్.ఐ.సి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. ఈ లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నుండి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ లేబర్ కోడులను నిరసిస్తూ బుధవారం గద్వాల ఎల్.ఐ.సి కార్యాలయంలో భోజన విరామ సమయంలో డెమోషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడుల సారాంశాన్ని బట్టి చూస్తే, భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఏమాత్రం ఉండదని, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ద్వారా ఎంత నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను పేపర్ నాప్కిన మాదిరిగా పరిమిత కాలానికి ఉపయోగించుకొనే ప్రక్రియగా అర్థమవుతుందన్నారు. ఇప్పటికే కెనరా బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలలో అప్రెంటీసుల పేరుతో తాత్కాలిక ఉద్యోగుల నియామకాలు ఊపందుకున్నాయనీ, ఈ లేబర్ కోడ్‌లను ఆగమనం తర్వాత అనేక సంఘటిత రంగాల్లో కూడా ఈ రకమైన నియామకాలు పెరిగే అవకాశం ఉందన్నారు. తద్వారా సంఘటిత రంగాలన్నీ జవాబుదారితనం లేకుండా నిర్వీర్యమై పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల హక్కులపై ఏమాత్రం శ్రద్ధ లేకుండా నిరక్ష్యం వహించాలనే విధంగా ఈ లేబర్ కోడలు రూపొందించబడ్డాయనీ , సాంఘిక భద్రత యజమాన్యమే కల్పిస్తుందంటూ పేపర్ పైన ప్రకటిస్తూ దాని రూపకల్పనకు నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఏవి చేయలేదనీ వారు తెలియజేశారు. అదేవిధంగా ఈ కోడ్‌ల వల్ల మహిళల పట్ల నిరక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదనీ, బాల కార్మిక వ్యవస్థ రద్దు చేయాలని ఒకవైపు డిమాండ్ జరుగుతుంటే 14 ఏళ్ల పిల్లలు కూడా కార్మిక సంఘాల్లో సభ్యులుగా చేరవచ్చని కొత్త నిబంధన తీసుకొచ్చారన్నారు. అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించే వారిలో కనీసం 50 ఆ సంస్థలో పనిచేస్తున్న వారై ఉండాలని నిబంధన ద్వారా తమ వాదనను వినిపించలేని వారి అసహాయతనుహేళన చేస్తున్నట్లే. అన్నిటికన్నా ప్రమాదకరమైనదనీ, అనేకమంది త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా ముందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్బంధంగా ఖండిస్తుందనీ, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు నర్సింగ్, రాఘవేంద్ర, సూరజ్, శివశంకర్, ఉదయ్ కుమార్, మనీష్, సుదర్శన్ శెట్టి, శైలేష్, కృష్ణ చైతన్య, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



భవాని భీమమ్మ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

**భూత్పూర్,నవంబరు 26,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీలోని నాల్గోవార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన భవాని భీమమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. విషయం తెల్సుకున్న భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం రు.5వేల నగదును అందించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.నవీన్‌గౌడ్‌తో పాటు ఇతర నాయకులు గడ్డం ఎల్లప్ప,బోరింగ్ నర్సింహులు,బజారు పరుశురాం,గడ్డం ఖాదరయ్య,వంకగాళ్ల శంకరయ్య,గడ్డం రాజరత్నం,వంకగాళ్ల రాములు,నాగరాజు,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు దినోత్సవ సందర్భంగా క్రీడా పోటీలు

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లాలో దివ్యాంగుల కోసం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 29112025 తేదీన ఇండోర్ స్టేడియం, చింతలపేట, గద్వాలలో నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో జూనియర్ 18 సంవతరాలలోపు) సీనియర్,18నుండి 54 సంవత్సరాలు వయో వర్గాల వారీగా పురుషులు, మహిళలు, బాలురు, బాలికలు పాల్గొనగలరని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన దివ్యాంగులు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు,దివ్యాంగుల సర్టిఫికేట్లను తమతో తీసుకొని 29112025 ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల లోపు ఇండోర్ స్టేడియం, చింతలపేట,గద్వాల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్లు కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబర్ 26 ప్రభాతవార్త:** ఇటీవలే నాగర్‌కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు, శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కార్యక్రమాల అమలు, ప్రజా సేవల సమన్వయం వంటి అంశాలపై ఎస్పీ కలెక్టర్ చర్చించారు. 2015వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి హైదరాబాద్ సిఐడి, డీసీపీగా విధులు నిర్వహిస్తూ నాగర్‌కర్నూలు జిల్లాకు ఇటీవలే జిల్లా ఎస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వడ్డేపల్లి,నవంబరు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 4వవార్డులో నివాసముంటున్న హరిజన మధు (30) అనారో గ్యంతో బాధపడుతూ బుదవారం ఆకస్మికంగా మరణించడం జరి గింది. విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఆర్.ఎస్ కరుణ భర్త సూరి వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక కాయాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులు అర్పించి అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం మృతుని తండ్రి బిసన్నకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వడ్డేపల్లి సూరి వెంట మైనార్టీ సెల్ నాయకులు మక్బుల్, యోహాను, కాటరాముడు, అయ్యన్న మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల నోడల్ అధికారులు తమ విధులను పక్కగా నిర్వహించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 26 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్‌రావు పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయంలతో కలిసి జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా 1977 ఎన్నికల యాక్ట్ ప్రకారం మొదటి 24, 48, 72 గంటల్లో అమలు చేయాల్సిన నియమాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడుతల్లో నిర్వహించడం జరుగుతుందని,మొదటి విడతలో కల్వకుర్తి,ఊర్కొండ, వెల్దండ, వంగూరు తాడూరు తెలకపల్లి మండలాల్లోని 151 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను గురువారం ఉదయం 10 లోపు ఫారం- 1ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆర్.ఒ కార్యాల యంతో పాటు సంబంధిత 151 గ్రామ పంచాయతీలలో అతికించాల్సి ఉంటుం దని ఆదేశించారు. నవంబర్ 27న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,నామినేషన్లు వేసేందుకు చివరి తేదీ నవంబర్ 29న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన ఉంటుందని నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు డిసెంబర్ 1న ఆర్డీఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, అభ్యర్థిత్వం ఉపసంహరణ డిసెంబర్ 3న మధ్యాహ్నం 3.00 గంటల లోపు ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న ఉదయం 7.00గంటల నుండి మధ్యాహ్నం2.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందనానరు. అదేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని, నామినేషన్లు క్లస్టర్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాత్రమే నామినేషన్లు స్వీకరించాలన్నారు. అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవడానికి ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అవకాశం ఉంటుందని, లౌడ్ స్పీకర్లు మాత్రం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. లౌడ్ స్పీకర్లు, ఇతర సభలు సమావేశాలకు అభ్యర్థులు తహసిల్దార్ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. మొదటి విడత ఎన్నికలు నిర్వహించే 780 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓలు ముందుగానే పరిశీలించి వాటిలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఈరోజు నుంచే నిఘా పెట్టడం జరిగిందని, ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.ఎస్.టి బృందాల్లో అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎవరిని అనుమతించబడదని, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే ఆర్.ఓ కార్యాలయంలో వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి పోలీస్ భద్రత చేయడం జరుగుతుందని,ఎన్నికలు ప్రశాంతంగాపారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, జిల్లా పంచాయతీఅధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్, సిపిఓ సంధ్యారాణి, డీఈఓ రమేష్ కుమార్, లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, జిల్లా రవాణా అధికారి చిన్న బాలు నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రాజేందర్ సింగ్, జిల్లా సర్వేర్ నాగేందర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి, ఎస్బి సిఐకనకయ్య, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## గ్రామ సర్పంచుల రిజర్వేషన్లు ఇవే..

**చిన్నచింతకుంట, నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు 50 శాతం లోపు రిజర్వేషన్‌లతో జరగనున్నాయి. చిన్నచింతకుంట మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం రిజర్వేషన్‌లను ఖరారు చేసింది. అల్లిపూర్ (జనరల్, మహిళ), అమ్మాపూర్ (జనరల్ /పు), బండర్ పల్లి (జనరల్/ మహిళ), లాల్ కోట (జనరల్/ పు), పల్లమర్రి (బిసి/ మహిళ) ,పరిధి పూర్ (బిసి/పు),గోపి నాయక్ తండ (ఎస్టి/ పు), నెల్లికొండి (ఎస్సి/ పు), సీతారాంపేట్ (బిసి/ మహిళ), వడ్డేమాన్ (జనరల్/ పు), ధమగ్నాపూర్ (జనరల్/ మహిళ), చిన్న వడ్డేమాన్ (జనరల్ /మహిళ), ఎదులాపూర్ (జనరల్/ పు), చిన్నచింతకుంట (ఎస్సీ/ మహిళ) ,మద్దూర్ (బిసి/ పు), ఉంద్యాల (ఎస్సీ/ పు), గూడూరు (జనరల్/ పు), కురుమూర్తి (బిసి/ పు), రిజర్వేషన్లు ఖరారైయినట్లు ఎంపీడీవో లక్ష్మి నర్సింలు తెలిపారు. రెండో విడతలో మండలంలో ఎన్నికలురాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు దశలలో నిర్వహిస్తున్నట్లు తెలిపింది. రెండవ దశలో సీ.సీ .కుంట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను ప్రకటించింది. ఈ నెల 30న నోటిఫికేషన్, 30 నుంచి డిసెంబర్ 3 వరకు నామినేషన్ల స్వీకరణ, 4న అభ్యంతరాలకు చివరి తేదీ, 5న అభ్యంతరాలపై తుది నిర్ణయం, 6వ తేదీ 3గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ, ఆ తర్వాత పోటీదారుల తుది జాబితా ప్రకటన, 14న మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, విజేతలను ప్రకటన ఉంటుందని అధికారులు తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో లక్ష్మి నరసింహులు తెలిపారు.

## ఉప్పునుంతల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**ఉప్పునుంతల, నవంబరు 26 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. మండలంలో 27 గ్రామ పంచాయతీలకు, వార్డుల వారీగా సభ్యుల రిజర్వేషన్ జాబితా అధికారికంగా విడుదలైంది. జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి జాబితాను విడుదల చేశారు. గ్రామ పంచాయతీలవారీగా రిజర్వేషన్లు ఇలాఉన్నాయి.1).అయ్యవారిపల్లి (జనరల్ ),2).దాసర్లపల్లి (జనరల్),3).దేవ డారికుంట తండా జనరల్ ( మహిళా)4). ఇరట్వాన్ పల్లి ఎస్టి (మహిళ), 5).గువ్వలోనిపల్లి జనరల్ (మహిళా),6).కంసానిపల్లి బిసి (మహిళా),7).కొరటికల్ ఎస్సీ (మహిళ) 8).లత్తిపూర్ ఎస్టీ (జనరల్)9).లక్ష్మాపూర్(పిజి) ఎస్సీ (జనరల్),10).మామిళ్ళపల్లి (జనరల్), 11).మర్రిపల్లి (జనరల్),12).మొల్గర (మహిళా జనరల్), 13).పెద్దాపూర్ బిసి (జనరల్), 14). పెనిమెళ్ళ మహిళా (జనరల్)15).పిరట్వాన్ పల్లి బిసి(మహిళా),16)పూర్య తాండ, (జనరల్), 17)రాయిచెడ్( జనరల్ మహిళా),18)తాడూర్ ఎస్సీ (మహిళా),19)తిప్పాపూర్ ( జనరల్),20) తిరుమలాపూర్ ఎస్సీ(జనరల్),21)ఉప్పునుంతలఎస్సీ (జనరల్),22)ఉప్పరిపల్లి (జనరల్ మహిళా), 23)వెల్టూర్ బిసి ( జనరల్),24)జప్తి సదగోడు ఎస్సీ (మహిళ),25)సీబీ తండా ఎస్టి (మహిళా), 26) కంసానిపల్లి తండా ఎస్టీ (జనరల్),27)సూర్య తండా ఎస్టీ (జనరల్) కు కేటాయించినట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి,ఎంపిడిఓ వరుణ్ తేజ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు అధిక ప్రాధాన్యత

**ఉప్పునుంతల, నవంబరు26 ప్రభాతవార్త:** మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. తాజాగా విడుదల చేసిన రిజర్వేషన్ల జాబితాను బట్టి చూస్తే, మొత్తం 27 గ్రామపంచాయతీలలో 13 గ్రామపంచాయతీలు 48.15 శాతం మహిళలకు రిజర్వ్ చేశారు. ఇది లింగ సమానత్వం, మహిళా సాధికారత వైపు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండల మొత్తం జనాభా 34,225 కాగా, అందులో 17,017 మంది మహిళలు ఉండటం వల్ల మహిళల జనాభా శాతం 48 శాతంగా నమోదైంది. ఈ నిష్పత్తిని ఆధారంగా తీసుకున్న ప్రభుత్వం మహిళలకు 13 గ్రామపంచాయతీలను కేటాయించింది. ఈమేరకు రాబోయే ఎన్నికల్లో 13 మంది మహిళా సర్పంచులు ఎన్నికయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.ఇక పురుషుల జనాభా 17,208 మంది (52శాతం) ఉండటంతో, వారికి 14 గ్రామపంచాయతీలను రిజర్వు చేశారు. ఈ విధంగా రాబోయే ఎన్నిక ల్లో పురుషులతో సమానంగా మహిళలు సర్పంచ్ పదవులకు పోటీ చేయడంతో, గ్రామ పాలనలో మహిళల పాత్ర మరింతగా పెరగనుంది.స్థానికంగా మహిళల రిజర్వేషన్ల పెరుగుదలపై మహిళా సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్య అంశాలలో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించగలరనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలువురు మహిళా అభ్యర్థులు ప్రజలతో అనుసంధానం పెంచుకుంటూ తమ అభ్యర్థిత్వంపై గ్రామాలలోచర్చలు ప్రారంభించినట్టు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. లింగ సమానత్వం సుస్థిర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని, మహిళలు సర్పంచ్ పదవుల్లో ముందుకు రావడం గ్రామీణ పాలనలో కొత్త మార్పులకు దారితీస్తుందని చెప్పవచ్చు.గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల వాతావరణం వేడి రాజుకుంది. అయితే ఇందులో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారన్న విషయంలో సందేహం లేదని చెప్పవచ్చు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**నవాబుపేట, నవంబరు 26 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు నేటి నుండే సర్పంచి అభ్యర్థులు, వార్డు మెంబర్ల సభ్యుల నామినేషన్లు పది క్లస్టర్లలో స్వీకరించబడతాయని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించి అభ్యర్థులగ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 42 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు 354 వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్‌లు వేయదలచినవారు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ రుసుమును ఇతరుల కేటగిరి వారు రూ.2000లు,ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.1000 లు, వార్డు సభ్యులు ఇతరులకు రూ.500లు,ఎస్సీ,ఎస్టీ బీసీలకు రూ.250లు ప్రవేశ రుసు మును నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే పోటీ చేసే అభ్యర్థులు కచ్చితంగా కొత్త బ్యాంకు ఖాతాలను తెరవాలనిబ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ మరియు కులం, ధ్రువపత్రాలు సమర్పించాలని తెలిపారు. బ్యాంకు ఖాతా బుక్కును మూడు రోజుల్లో తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా నవాబుపేట, కొల్లూరు కారుకొండలో గల బ్యాంకులలో ఖాతాలు తెలుసుకోవచ్చని తెలి పారు. నేటి నుండి తేదీ 29 తేదీ శనివారం వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని తెలిపారు. 3వ తేదీ బుధవారం అభ్యర్థులకు గుర్తులు మంజూరు చేయబడతాయని, అదే రోజు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ కూడాఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారుల దగ్గర వారి ఎన్నికలఖర్చును సర్పంచ్ అభ్యర్థులు అయితే రూ. 1,50,000 వరకు, వార్డ్ మెంబర్లు అయితే రూ.30 వేల వరకు ఖర్చులు చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి సందేశాలు ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.


జయరాం నాయక్, ఎంపీడీవో

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** నవంబర్ 29 న జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గద్వాల నియోజవర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి : బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీన జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలని గద్వాల నియోజక వర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్‌బిఎస్.కేశవ్‌లు ముఖ్యయతులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమంపై,స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించి దిశ నిర్దేశం చేశారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29వ తేదీ అన్నారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందనీ, కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందని,ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి గద్వాల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిఆర్ యస్ పార్టీ బలపరిచిన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని, ఊరూరా గులాబీ జెండా ఎగర వెయ్యాలని సూచించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను,2 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, వెంకటేశ్వర రెడ్డి,చక్రధర్ రావు, అతికూర్ రెహమాన్,యూసుఫ్, అమరవాయి కృష్ణారెడ్డి,పటేల్ జనార్దన్ రెడ్డి,అంగడి బసవరాజ్, కోటేష్,జనార్ధన్ రెడ్డి,గంజిపేట రాజు,అల్లపాడు ప్రతాప్,శేఖర్ నాయుడు,మోనేష్,కురువపల్లయ్య,శ్రీరాములు,గాజుల కృష్ణారెడ్డి, నక్క రవి, ఖాజా, నరసింహులు, లక్ష్మణ, రాజు, అంజి వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బాసు హనుమంతు నాయుడు

## భారత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం గొప్పది

◆ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి

**ఇటిక్యాల నవంబరు 26, ప్రభాతవార్త:** భారత ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం గొప్పగా నిలిచిందని రాజ్యాంగం ప్రకారమే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కుల ప్రకారం కొనసాగుతున్నాయని జిల్లా విద్యాధికారి జయలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాగాపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఈఓవిజయలక్ష్మి మాట్లాడుతూ...విద్యార్థులు భారత రాజ్యాంగం అందులోని హక్కులు. చట్టాలు ఇతర అనేక అంశాలు ఇమిడి ఉన్నాయని భారత రాజ్యాంగం చదువుకొని అందులో ఉన్న హక్కులు. చట్టాలు ఇతరఅంశాలను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని నేను ఈ స్థాయిలో ఉండడానికి డా. బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని ఆమె ప్రస్తావించారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. అలాగేయుడైసు ప్లస్ అప్డేట్ చేయాలని కానకాడమీ ద్వారా వీడియ పిల్లలకు చూపించాలని ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని కోరారు. అదే విధంగా హరిబాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు భారతదేశ రాజ్యాంగం గురించి అవగాహన కలిగించడం కోసం "భారతదేశ సమైక్యత మరియు అభివృద్ధిలో రాజ్యాంగం పాత్ర" అనే అంశం మీద వ్యాసరచన పోటీవ్యాస రచనలు నిర్వహించగా పోటీలకు ఇటిక్యాల. మరియు ఎర్రవల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన వారికి మెమొంటోలు. ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారిహంపయ్య.ఎంఈఓలు. వెంకటేశ్వర్లు.అమీర్‌పాష. హెచ్ఎం విజయభాస్కర్. పాఠశాల ఉపాధ్యాయులు హరిబాబు.ఆర్. మోహన్ పాల్గొన్నారు.


విద్యార్థులకు మెమొంటో ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న జిల్లా విద్యాధికారి

## కన్నుల పండువగా మైసమ్మ ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట



మైసమ్మ ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అభిమన్యు రెడ్డి, మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి

**నవాబుపేట, నవంబరు26 ప్రభాతవార్త :** పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం కనుల పండగలా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి, అభిమన్యు రెడ్డి, ధ్వజ స్తంభ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధ్వజస్తంభ దాత తిరుమ లాపూర్ కట్ట సంతోష్ కుమార్ దంపతులతో కలిసి ముఖ్యనేతలు ప్రత్యేక పూజలు పాల్గొని ఆలయ వేద పండితులు అర్చకుల వేదమంత్రాల నడుమభాజా భజంత్రీలతో ధ్వజస్తంభ ప్రతిష్ట అట్ట హాసంగా జరిగింది. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చరణలతో యజ్ఞ యాగాలతో కార్యక్రమాలు ఈనెల 24న ప్రారంభమయ్యి బుధవారం కార్యక్రమంలో యజ్ఞం తదితర కార్యక్రమాలు కొనసాగాయి.గత మూడు రోజులుగా ఆదివారము,మంగళవారము వచ్చిన సందర్భాల్లో కూడా పర్వతాపూర్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి జంతు బలులు చేయకపోవడం గమనార్హం.


ఈ కార్యక్రమంలో పర్వతాపూర్ మైసమ్మ ఆలయ సిబ్బంది ఈఓ నర్సింలు, ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ చైర్మన్ కృష్ణయ్య, సుభాన్ చారీ, గోపాల్, ధ్వజ స్థంభ దాత కట్ట సంతోష్, లక్ష్మి, లోకిరేవు మాజీ సర్పంచ్ వెంకటేష్, పంతులు మల్లయ్య, పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నీరటి రామచంద్రయ్య, రవీందర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి,మహినుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు మాడెమోని నర్సింలు, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు రవీందర్, గోపాల్, శ్రీకాంత్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్‌ఓలకు శిక్షణ

**దామరగిద్ద, నవంబరు26 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్ఓలకు శిక్షణ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని దామరగిద్ద మండల ఎంపీడీఓ సాయిలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులు సహకరిస్తుంటారని, మండలంలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియ, గ్రామ పంచాయతీలకు, సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు.వీరికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం నిర్ణయిందని చెప్పారు. ఈ శిక్షణలో భాగంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకుసంబంధించిన నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో మాస్టర్ ట్రైనీలు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక


వాలీబాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థి అజయ్

**మక్తల్ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త:** ఈ నెల 24వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14 బాల బాలికల వాలీబాల్ క్రీడా పోటీలు ఈ నెల 24న నిర్వహించారు. పోటీలలో మక్తల్ క్రీడాకారుడైన ఆర్పి అజయ్ అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వాలీబాల్ కోచ్ ఎం.రాఘవేంద్ర తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల26నుండి 28 కరీంనగర్ జిల్లా పెద్దపల్లి మండలంలో జరిగే 69వ రాష్ట్రస్థాయి ఎస్‌జి ఎఫ్‌ఐ వాలీబాల్ పోటీ కోచ్ రాఘవేంద్ర తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ నిత్యం విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్న వాలీబాల్ కోచ్ ఎం.రాఘవేంద్రను ఎస్‌జీఎస్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, పిడి సాయినాథ్ అభినందించారు.

## టెట్ నుండి మినహాయింపు నివ్వాలి

◆ టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రమేష్

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉండవెల్లి, మానపాడు మండలాల మహాసభలు అల్లంపూర్ ఎక్స్ రోడ్‌లోని విశ్వశాంతి డిగ్రీ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎస్. యు.టి ఎఫ్. జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యాధికారులు ఇష్టా రీతిలో ప్రవర్తించి తమకు నచ్చిన విధంగా ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ చేసి ప్రాథమిక పాఠశాలల నిర్వీర్యం చేసే పనులు చేస్తున్నారనీ,వాటిని సరిచేయకుంటే సంఘం తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వడ్డేపల్లి మండల ఎంఈఓ నరసింహగారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తిపరమైనటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సంఘం ముందుండాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి హక్కులకోసం పోరాటంలో ముందుండే సంఘం టిఎస్ సిటిఎఫ్ ఒకటే అని ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం రెండు మండలాలకు సంబంధించి టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యు కుమార్ నాయుడు, బి బీసన్న, ఏ నరేష్, ఎన్ మునిస్వామి, గరీబ్ భాష, సురేష్, మద్దిలేటి, కే మద్దిలేటి , రమేషు,ఆనందం,ఏవెంకటేశ్వర్లు,నాగరాజు, మల్లయ్య, శ్రీనివాసులు, విజయుడు, కురుమూర్తి, నరసింహ, వెంకటస్వామి, మధు నాయుడు, కృష్ణ, ఎల్ల కృష్ణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, నవంబరు 26 ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టం అమలు, ఎన్సీటిఈ నోటిఫికేషన్‌కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిఈటి) నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కార్యాలయం నుంచి ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మెమోరాండం సమర్పించిన్నట్లు టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్ తెలిపారు. దేశవ్యాప్తంగా 25లక్షల మంది, రాష్ట్రంలో 45 వేల మంది ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్న టిఈటి పరీక్షను 2010కిముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపునిస్తూ విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ కి ముందు నియామకమైన టీచర్లు టెట్‌పరీక్ష వ్రాయాల్సిన అవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినందునే గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ వ్రాయలేదని, ఇప్పుడు హఠాత్తుగా రెండేళ్ళలో టెట్ పాస్ కాకపోతే ఉద్యోగానికి ఉద్వాసన పలుకుతామని చెప్పడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రివ్యూ పిటిషన్ వేయలేదు. కనీసం డిసెంబర్ 1నుండి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టాన్ని సవరించి సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలనివారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షుడు కె.రవికుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేష్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్‌కె.శివరాజ్, జిల్లా కమిటి సభ్యులు చిన్నయ్య పాల్గొన్నారు.

## మల్దకల్ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న స్వామీజీ

**గద్వాల టౌన్ నవంబర్ 26, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో బుధవారం శ్రీ విద్యా సింధు మాధవ తీర్థ స్వామి పాల్గొని రెండవ రోజు బ్రహ్మోత్సవాలలో పూజలు నిర్వహించారు. అలాగే హరిద్వార్ మాత భైరవ అమ్మ పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అప్పుడే వారి జీవితానికి సాఫల్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మక్తల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రవీందర్, రాకేష్ కుమార్**

**మక్తల్ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త:** మక్తల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తపస్ మండల అధ్యక్షులుగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ కుమార్, గౌరవాధ్యక్షులుగా నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి భీమ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి కోసం అహర్నిశలు పనిచేస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు షేర్ క్రిష్ణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎన్నికల పరిశీలకులు నాగార్జున, నర్సి రెడ్డి, వెంకట్ రాములు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు

**లింగాల, నవంబరు26 ప్రభాతవార్త:** లింగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలపై బుధవారం ఎంపిడిఓ చంద్రశేఖర్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ స్థానిక ఎన్నికలపై పంచాయతీ కార్యదర్శులకు పలు రకాల సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ లింగాల మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గానూ 9 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన స్థానంలో ఉండాలని, అభ్యర్థుల నామినేషన్ పత్రాలపై ఏలాంటి పొరపాట్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నింపిన తర్వాతనే నామినేషన్ గది లోపలికి పంపించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారికి డిపాజిట్ బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.ఒక వెయ్యి, జనరల్ రూ.రెండు వేలు చెల్లించాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థుల ఫోటో,కులం, ఆదాయం సర్టిఫికేట్, నో డ్యూ, బ్యాంకు ఖాతాతప్పనిసరిగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాములు నాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం







అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న జడ్జి ఉదయ్ నాయక్

**ఊట్కూర్, నవంబరు 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ఆమోదించి 69 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, ఉట్కూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికను పఠించడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. కొక్కు శంకర్ మాట్లాడుతూ ఈ దేశంలో కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలకు సమాన హక్కులు లభించేలా చేసిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు.ప్రస్తుతం రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, అగ్రవర్ణ పేదలందరికీ రక్షణగా నిలుస్తోందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ప్రమాదంలో ఉంచుతున్న నేపథ్యంలో ప్రజలు అంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్,జోగిని వ్యతిరేక పోరాట సమితిఅధ్యక్షురాలు హాజమ్మ, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్, సామాజిక కార్యకర్తలు నర్సిములు, వర్ష, భారతీ, బీఎస్పీ మండల ఇంచార్జి కొక్కు గౌతమ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**దామరగిద్ద, నవంబరు 26 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా మాదిరి ఎన్నికలు, గ్రంథాలయ ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నాలుగు హౌజ్ లు /స్టూడెంట్ కౌన్సిల్‌కు హౌస్ కెప్టెన్లుగా ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం, స్కూల్ లీడర్‌గా విద్యార్థులే పోటీ చేసి ఎన్నికల్లో పాల్గొని ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికలలో స్కూల్ లీడర్‌గా పి.మణికంఠ పదవ తరగతి విద్యార్థి 243 ఓట్లతో గెలుపొందడం జరిగింది. అలాగే నూతనంగా అనేక రకాల పుస్తకాలను సమకూర్చుకొని గ్రంథాలయమును ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్,ఎంఈఓ కృష్ణారెడ్డి, నారాయణపేట ఎంఈఓ బాలాజీ, ఎంపీడీవో సాయిలక్ష్మి, వివిధ పుర ప్రముఖులు ఉపాధ్యాయ బృందము తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోషి, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, సిపిఎం నాయకులు గోపాల్, యువజన సంఘం సభ్యులు బోరు ఎంకప్ప, నరసప్ప, మాణిక్యప్ప, వెంకటప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల టౌన్ నవంబర్26, ప్రభాతవార్త:** జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రాజ్యాంగం ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ్ నాయక్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలు, సెక్షన్లు వివిధ ఆర్టికల్స్ గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, ప్రతి పౌరుడి నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మార్గదర్శక గ్రంథమని చెప్పారు. ముఖ్యంగా పి.ఓ.సి.ఎస్.ఓ. చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చిన్నారుల రక్షణ, మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని,చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని సూచించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్లు వి. రాజేందర్, బి. శ్రీనివాసులు,డి.లక్ష్మన్న స్వామి, కళాశాల ప్రిన్సిపల్ జి. కృష్ణ, ఎస్ ఐ జహంగీర్ పాల్గొన్నారు.

**వడ్డేపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ పట్టణంలో ప్రజాసంఘాలు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం దినోత్సవం దేశప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడినది అని అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు రామకృష్ణారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు పరంజ్యోతి, సిఐటి యు నాయకులు హమాలీ భీమన్న, రమేష్, సత్య రాముడు, పవన్, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, నవంబరు26 ప్రభాతవార్త:** స్థానిక కేశవనగర్ కర్రెమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు, టీఎంఆర్‌పీఎస్ (తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎంఆర్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రెం ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యావత్ దేశ ప్రజలంతా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్ జిల్లా గౌరవ సభ్యులు కె.నాగేష్, ఎంఆర్.కొండయ్య, కె.బాబు, కె.లక్ష్మి, కె.శివరాజ్, కె.లింగప్ప, కె.లిక్కొప్ప పాల్గొన్నారు.


## ఇసుక టిప్పర్‌ను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే

**మాగనూర్, నవంబరు26 ప్రభాతవార్త:** మాగనూర్ పెద్దవాగు నుండి రాఘవ కన్స్ట్రక్షన్ కు వెళ్తున్న ఇసుక టిప్పర్ ను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అడ్డుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డుపై ఇసుక టిప్పర్‌ను ఆపి అనుమతి పత్రాలు అడిగారు. డ్రైవర్ చూపించకపోవడంతో కలెక్టర్ సీసీకి ఫోన్ చేసి పర్మిషన్ సమాచారం అడిగారు. ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదని చెప్పడంతో టిప్పర్‌ను పోలీసులకు అప్పగించారు. పట్టపగలు పర్మిషన్ లేకుండా హిటాచితో అక్రమ ఇసుకను నింపి టిప్పర్లను నడుపుతున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో నాయకులు పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న రెవెన్యూ,పోలీసులకు తెలియకపోవడంఏమిటని అధికారులపై మండిపడ్డారు. అధికారులే దగ్గరుండి టిప్పర్లను పంపిస్తున్నట్లు ఆరోపించారు. రానున్న రోజుల్లో పెద్ద వాగు ఎడారిగా మారుతుందని అన్నారు. సమీప పొలాలన్నీ ఎండిపోయి రైతుల ఆత్మహత్యలకు దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకకు ఆన్‌లైన్ పర్మిషన్ ఉండడంతో టిప్పర్ ను వదిలేసినట్లు మాగనూర్ ఎస్సై అశోక్ బాబు తెలిపారు.



పోలీసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

# స్థానిక సమరానికి సై




- అభ్యర్థుల ఎంపికలో నాయకులు
- బరిలో నిలిచేందుకు ఆశావాహుల ప్రయత్నం
- అసమ్మతి వర్గాల కలయికపై నాయకుల కుస్తీ

**వంగూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:** గ్రామ ప్రథమ పౌరుడి పదవి కాలం ముగిసి 2 సంవత్సరాలకు పైగా కావడంతో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్న గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరుడి నామినేషన్ వేసేందుకు ఒక ఆశావాహులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి స్వతంత్ర అభ్యర్థిగా స్థానిక ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో తమ వర్గీయులను, కుల సంఘాలను, యువకులను తమ వెంట తిప్పుకొని మేమున్నామని గుర్తింపు తెచ్చుకున్నందుకు ఆశావాహులు ఎన్నికల షెడ్యూల్ రావడంతో గ్రామాలలో పోటాపోటిగా మంతనాలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కుస్తీ పడుతున్నారని చెప్పుకోవచ్చు.అధికార పార్టీ అయినప్పటికీ వంగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు ఉండడం వలన అసమ్మతి వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి అభ్యర్థులను ఎంపిక చేసి బరిలో దించి తమకు ఎదురు లేదనే దిశగా ముందుకు వెళ్దాం అనుకుంటున్నా నాయకులకు తలనొప్పిగా మారిందని చెప్పుకోవచ్చు. అసమ్మతి వర్గాలను సమన్వయం చేసేందుకునాన్న తంటాలు పడాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి. మండల నాయకుల జోక్యంతో అసమ్మతి వర్గాలు ఏకతాటిపైకి రాకపోవడంతో మరోసారి సమావేశాన్ని నిర్వహించి అభ్యర్థుల ఎంపికకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే బిఆర్‌ఎస్ పార్టీలో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సమావేశాలను నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా బరిలో నిలిచి ఉండేందుకు సిద్ధమవాలని మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపునివ్వడంతో భరోసాని కల్పించి వంగూరు మండలంలో బిఆర్‌ఎస్ సత్తా చాటి నిరూపించాలనే కసితో స్థానిక సమరానికి సై అంటూ ముందడుగులు వేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిర్ణయించాకే బిఆర్‌ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు పూనుకున్నట్లు సమాచారం. బిజెపి తమ ఉనికిని కాపాడుకొని బరిలో నిలిచి కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందిస్తున్న నిధులను వివరిస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీల సర్పంచుల పాలన చూశారు, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని గ్రామ ప్రజలు బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు అండగా నిలిచి బిజెపికి పట్టం కడతారని ఆశాభావంతో బిజెపి నాయకులు ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. వంగూరు మండలంలో 27 గ్రామ పంచాయతీలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో ఎన్నికలు నిర్వహిస్తుడటంతో ఆశావాహులు నామినేషన్ దాఖలు చేసేందుకు అవసరమగు ధ్రువపత్రాలను సేకరించుకునేందుకు బిజీబిజీ అయ్యారు.

# ఎన్నికల నిబంధనలకు కట్టుబడి ఉండాలి

- 27 నుండి 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, నవంబరు 26ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనలకు కట్టుబడి ఉండాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. జిల్లాలోని 15 మండలాల్లోని 268గ్రామ పంచాయతీలు, 2436 వార్డులకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మొదటి విడత ఎన్నికలకు నవంబర్ 27 నుండి 29వ తేదీ వరకు నామినేషన్లు వేసుకోవచ్చని, ఉదయం 1030 నుండి సాయంత్రం 5.00గంటల వరకు నిర్దేశించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు వేసుకోవాల్సిందిగా సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు గరిష్టంగా ఇద్దరు పిల్లలు ఉండాలి అనే నిబంధన ఈ ఎన్నికల్లో ఎత్తివేయడం జరిగిందని, పిల్లలతో నిమిత్తం లేకుండా నామినేషన్ దరఖాస్తులు స్క్రూటినీ చేసే రోజు నాటికి 21 సంవత్సరాల కనీస వయసు ఉన్నవారు నామినేషన్ వేసుకోవచ్చు. నామినేషన్ వేయడానికి సర్పంచికి రూ.2000, వార్డు మెంబరుకు రూ.500డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు సర్పంచి కి రూ.1000, వార్డు మెంబర్‌కు రూ.250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. 5000 జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీల్లో సర్పంచు రూ.2,50,000 లు ఎన్నికలకు ఖర్చు చేసే పరిమితి ఉందని, అంతకన్నా తక్కువ జనాభా ఉంటే 1,50,000 వరకు పరిమితి ఉందన్నారు. వార్డు నెంబరు 5వేల జనాభా మించితే రూ.50,000 వరకుఖర్చు చేయవచ్చు, అంతకన్న తక్కువ జనాభా ఉంటే రూ.30,000 వరకు మాత్రమే ఖర్చు చేసేందుకు అవకాశం ఉన్నది. పోటీ చేసే అభ్యర్థులు ఏదైనా రిజిస్టర్ బ్యాంకులో కొత్తగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఆ ఖాతా నుంచి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో ప్రచారానికి చేసే ఖర్చులకు ఏప్రచార సామాగ్రికి ఎంత లెక్కించడం జరుగుతుందో జాబితా ఇవ్వడం జరిగింది. పత్రికల్లో ప్రచారం ఇవ్వాలనుకునే వారు పోలింగ్ కు 48 గంటల ముందు వరకు స్వంతంగా చేసుకోవచ్చని, పోలింగ్ ముందు రోజు లేదా పోలింగ్ రోజు పత్రికల్లో ప్రచారం చేయడానికి ముందుగానే మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు లేదా సమాచారం పొందటానికి కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ నెంబర్ 08545233525 కు ఫిర్యాదు చేయవచ్చు లేదా సమాచారం పొందవచ్చు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పిఆర్ఓ రఘునాథ్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుంచి పెద్దిరాజు, ఏఐఎంఐఎం నుండి ఎం.ఏ. రహీం, టిడిపి నుంచి ఎస్. ప్రవీణ్ కుమార్, బీఎస్పీ జి. ధర్మన్న, కాంగ్రెస్ నుండి ఎన్. త్రినాథ్, రాజేందర్, సిపిఐ (ఎం) పుట్ట ఆంజనేయులు, టిఆర్‌ఎస్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలో రాజీకి తావులేదు

- వనపర్తి జిల్లా ఎస్పీ సునితరెడ్డి
- నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ



ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, నవంబరు26 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల నేపథ్యంలో పెద్దమందడి, ఖిల్లా ఘనపూర్ మండలాలలో ఉన్నా మండల పరిషత్ కార్యాలయాలను, పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ రిసీవింగ్ సెంటర్లను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పవిత్రమైనది. దాన్ని భంగం పెట్టే ప్రయత్నం చేసే ఎవరైనా వ్యక్తి, గుంపు లేదా ఏవైనా రాజకీయ మూలకాలు ఎంత పెద్దవారైనా తక్షణం కఠిన చర్యలు తప్పవు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయి పోలీసు బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నాం. సెన్సిటివ్, హై సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ఎన్నికల సమయంలో బెదిరింపులు, డబ్బు, మద్యం పంపిణీ, అనైతిక ప్రలోభాలు, బలవంతపు ప్రచారం వంటి కార్యకలాపాలు గమనించిన వెంటనే దయచేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల భద్రత ఎన్నికల శాంతి చట్టపరమైన క్రమం మూడు అంశాలపై ఎలాంటి రాజీ లేదు. ప్రజలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో నామినేట్ అవ్వాలి. ఎవరి ఒత్తిడి, ఎలాంటి జోక్యం సహించమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్, కొత్తకోట సిఐ రాంబాబు , పెద్దమందడి ఎస్సై శివకుమార్,ఘనపూర్ ఎస్సై వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో పరిణత, ఘనపూర్ ఎంపీడీవో విజసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



**వనపర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పోలీసు అధికారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ సునిత రెడ్డి, బుధవారం జిల్లా ప్రథమ న్యాయస్థానంలో అధికారికంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునితను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లా శాంతి భద్రతల పరి రక్షణ, నేర నివారణ చర్యలు, కోర్టు పోలీసు విభాగాల పరస్పర సహకారం,ప్రజా సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా తీసుకో వాల్సినచర్యలపై ఇరువురు విపులంగా చర్చించారు.జిల్లా శాంతి, న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు న్యాయ పోలీసు విభాగాల కోర్టు ఆదేశాల అమలులో ఖచ్చిత త్వం,పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాలని అభిప్రా యపడ్డారు.వనపర్తి జిల్లా అభ్యున్నతి,శాంతి సమాధా నాల పరి రక్షణదిశగా న్యాయ, పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలపడేందుకు పరస్పర నిబద్ధతను వ్యక్తం చేశారు.

# ఎన్నికలకు సన్నద్ధం కావాలి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

- లోపాలకు తావివ్వద్దు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం
- ఎన్నికల నిర్వహణపై వెబెక్స్ సమావేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు26 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులతో వెబెక్స్ సమావేశం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, తహసిల్దారులు స్టేజ్1 ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే, సర్పంచ్,వార్డ్ మెంబర్ సభ్యుల నామినేషన్ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సామాగ్రి, పోలింగ్ స్టేషన్లలో కనీస సదుపాయాలు కల్పించాలని సూచిం చారు. గ్రామాలలో పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించి, కావలసిన మౌలిక సదుపాయాన్ని సమకూర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి,డిపిఓ నిఖిల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యేను కలిసిన నూతన జిల్లా అధ్యక్షులు



**దేవరకద్ర, నవంబరు 26 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కలిసిన మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు సంజీవ్ ముదిరాజ్ బుధవారం చిన్నచింతకుంట మండలం ధమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ కి శుభా కాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే శాలువతో ఘనంగా సన్మానించారు.

## జిల్లా అభివృద్ధికి పాటు పడుతాం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా తనకు బాధ్యతలు అప్పగించినటువంటి జాతీయ, రాష్ట్ర నాయకులకు అలాగే జిల్లాలోని ఇద్దరు మంత్రులు,ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త జిల్లాలు ఏర్పడ్డాక పార్టీ అధ్యక్షులుగా చేసినవారుచాలా అద్భుతంగా పని చేశారని, తనకు అధిష్టానం ఇచ్చిన జిల్లాఅధ్యక్షుడి బాధ్యతను అందరినీ కలుపుకొని వెళ్లి పరిపూర్ణంగా నిర్వర్తిస్తానని అన్నారు. రేపు జరగబోయే లోకల్ బాడీస్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతిఒక్కరు విజయంసాధిస్తారని భరోసా కల్పించారు. తెలంగాణ వచ్చాక ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఏ ఒక్కరికి గత ప్రభుత్వం ఇవ్వలేదని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలలో ఎన్నిక అనేదిఒక వ్యక్తిపైనే ఆధారపడి ఉంటుందని,ఆ గ్రామాలలో వ్యక్తిని ఎన్నుకునేఅవకాశం ఆగ్రామ నాయకులకే కల్పిస్తుందన్నారు.పాత,కొత్త నాయకులను కలుపుకొని వెళ్లి రాబోయే ఎన్నికలలో ప్రతి స్థానంలో విజయం సాధిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ఆందోళన



వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్ల

**ఊట్కూర్, నవంబరు26 ప్రభాతవార్త:** కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఊట్కూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా కార్యకర్తలు భారీగా చేరుకుని నిరసన తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న కార్మిక ఆందోళనల నేపథ్యంలో ఊట్కూరు మండలంలోని ఆశా కార్యకర్తలు కూడా తమ వ్యతిరేకతను స్పష్టంగా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 21న మొత్తం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నిర్ణయం కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, కొత్త కోడ్లు అమల్లోకి వస్తే పని భారం మరింత పెరగడం, ఏకపక్షంగా ఉద్యోగాల నుంచి తొలగింపులు జరిగే అవకాశం ఉండడం,కనీస వేతనాల అమలు యాజమాన్యాలపై ఆధారపడిపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.ఆశా వర్కర్లు మాట్లాడుతూ మేము గ్రామాల్లో ఆరోగ్య సేవలుఅందిస్తూ ప్రజలతో నిమగ్నమై ఉంటాం. మా వేతనాలు అప్పుడప్పుడు పెంచినా, పని మాత్రం ఎంతగానో పెరిగింది. ఇప్పుడు కొత్త లేబర్ కోడ్లు వస్తే మా హక్కులు పూర్తిగా తగ్గిపోతాయి. భద్రత లేకుండా పనిచేయలేం" అని పేర్కొన్నారు. లేబర్ కోడ్లద్వారా కార్మికుల హక్కులు బలహీనమవుతాయని పేర్కొంటూ,కేంద్ర ప్రభుత్వం వెంటనే జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పులుమామిడి పీహెచ్సీ అధ్యక్షురాలు పద్మమ్మ, కార్యదర్శి సాబేరా బేగం, ఆశా కార్యకర్తలు జైనబ్, శైజాది, మంజులత, హాజ్‌బీ, సీనమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. నిరసన అనంతరం వారు తహసీల్దార్ కార్యాలయ అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## ప్రభుత్వ వైఖరికిపై నిరసన




**నారాయణ పేట, నవంబరు 26 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి, ఎస్సీ,ఎస్టీ, జెఏసీ రాష్ట్ర కన్వీనర్ డా.విశారదన్ మహారాజుఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ నాయకులు బలిజ వీరేష్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జిఓ 46తో బీసీ లను నయవంచన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న జెఏసీజిల్లా కన్వీనర్ బలిజవీరేష్ మాట్లాడుతూ జీవో 46ను రద్దు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిలిపివేయాలని బీసీలకు 42% బీసీ రిజర్వేషన్ల అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ పార్టీ ని డిమాండ్ చేయడం జరిగింది. జేఏసీ జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర సాధన కోసం బీసీలంతా స్వసక్తిగా రోడ్లపైకి వచ్చి ఎన్నో నిరసన కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేశారు. మరి నేడు బీసీలకు 42% బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పోరాటం జరిగితే బీసీ సమాజమంతా వారి హక్కుల కోసం పోరాటాలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు గువ్వల శివరాజ్, పొర్ల డేవిడ్, దశరథ్ అడ్వకేట్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో బీసీలకు నమ్మకద్రోహం చేసినందుకు స్థానిక ఎన్నికలను అడ్డుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, జెఏసీ జిల్లా నాయకులు నరేష్ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ అంజి, రాజేష్ గౌడ్, లింగప్ప ముదిరాజ్, రామ ముదిరాజ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణ మహారాజ్, మల్లికార్జున్, నరేష్,అంజి, నరసింహ,బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.